# పోకూరి రమేష్ బాబు

నా పేరు పోకూరి రమేష్‌బాబు, చేకూరపాడు. నేను 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు మన చేకూరపాడు గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఓరియంటల్ హైస్కూల్‌లో చదివినాను.

మన గ్రామంలో స్థాపించబడిన స్కూల్‌కు మూలకారణమైన వారు ముఖ్యంగా కీ॥శే॥ శిరిగిరి పేరయ్యగారు. వారి చొరవతోనే గ్రామంలోని కొందరి పెద్దలు సహకారంతో నిర్మించబడినది 1962 సంవత్సరంలో.

అప్పటి నుండి మనవూరి పిల్లలకు మరియు ప్రక్కన ఉన్న మద్దిరాలపాడు, త్రోవగుంట మరియు వలేటివారిపాళెం, గుడిమెళ్ళపాడు నుంచి ఎందరో విద్యార్థులు వచ్చి చదువుకొనుటకు అవకాశం కలిగింది.

అధ్యాపకులు మాకు ఎంతో ఓర్పుతో, సహనంతో పిల్లలందరికి విద్య నభ్యసించిన విధానం చాలా గొప్ప విషయం. వారు అన్ని సబ్జెక్టులు చాలా చక్కగా బోధించటమే కాక హెూంవర్కు యిచ్చి, బాగా అందంగా వ్రాసిన వారికి మార్కులు ఇవ్వడం వలన ఎంతో కష్టపడి కృషిచేశాము. మంచి మార్కులు తెచ్చుకోవడం కొరకు ఒకరికొకరు పోటీ పడేవాళ్ళము. వారంలో ఒకరోజు డిబేటు కార్యక్రమం ఏదో ఒక విషయం మీద నిర్వహించడం జరిగేది. దానివలన మనలో కొంత మనకు తెలియని విషయాలు మీద అవగాహన ఏర్పడుతుంది. మనలో ఉన్న బెరుకుతనం పోయి పది మందిలో మాట్లాడడానికి ఉపయోగపడుతుంది.

పిల్లలు ఆడుకోవడానికి కూడా ఎన్నో వసతులు స్కూల్ హెడ్‌మాస్టర్‌గా ఉన్నవారు డ్రిల్ మాస్టర్‌తో కలసి ఏర్పాటు చేయడం జరిగింది. మేము ఎక్కువగా బాల్ బ్యాడ్మింటన్, బేస్‌బాల్, క్యారంబోర్డు, ఆటలు ఆడటానికి ఉత్సాహం చూపించాము. గార్డనింగ్ కూడా చేశాము. మేము ఇంటి నుండి మెంతులు, ధనియాలు, గింజలు తెచ్చి పాదులుగా చేసి వాటితో క్లాస్ పేరు వ్రాయడం వాటిని సక్రమంగా నీరు, ఎరువులు వేసి పెంచడంలో మాకు ఎంతో ఉత్సాహం, ఆనందం ఉండేది. పిల్లలందరం ఎంతో కలివిడిగా, కలుపుకుని ఒకరినొకరం ఎంతో ఆప్యాయంగా ఆ స్కూల్‌లో గడిపిన రోజులు ఎన్నటికి జీవితంలో మరిచిపోలేము.

ఎవరు ఎక్కడ ఉన్నా ప్రస్తుతం ఈ కార్యక్రమం ద్వారా అందరం కలుపుకోవడం చాలా ఆనందం. అనుభూతి కలుగుచేస్తాయి. కావున ఈ వజ్రోత్సవ కార్యక్రమాన్ని మనందరం ఎంతో ఉత్సాహంగా అందరు సహకరించి విజయవంతం చేయడానికి ముందుకు రావాల్సిందిగా కోరుతున్నాను

**ఇట్లు .... పోకూరి రమేష్‌బాబు**